క్లుప్తంగా

5న వేంకటేశ్వరునికి లక్ష తులసి పూజ



అంబాజీపేటలో వేంకటేశ్వరస్వామి

అంబాజీపేట: అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో ఉన్న భూసమేత వేంకటేశ్వరస్వామి వారికి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లక్ష తులసి పూజ మహోత్సవాన్ని ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ లక్ష తులసి పూజలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు చేస్తారు. అంతకు ముందు ధనుర్మాసం సందర్భంగా స్వామివారిని గ్రామోత్సం నిర్వహించారు.

26న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

అంబాజీపేట: దుర్గా పరమేశ్వరి కోనసీమ బ్రాహ్మణ వధూవరుల ఉచిత సమాచార కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఉచిత బ్రాహ్మణ వధువరుల పరిచయ వేదికను ఈ నెల 26న కొత్తపేట శ్రీనివాసా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు కేంద్ర కార్యదర్శి ఇ.శ్రీహరి తెలిపారు. ఉచిత పరిచయ వేదికను బ్రాహ్మణ వధువరులు సద్వినియోగం చేసుకోవాలని వారి తల్లిదండ్రులను కోరారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



అంతర్వేదికరలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న ఏవో నరసింహరావు

సఖినేటిపల్లి: మండల పరిధిలోని గొంది, అంతర్వేదికర గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పరంగా రైతులకు అమలు చేస్తున్న పథకాలు గురించి మండల ఏవో పీవీ నరసింహారావు వివరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రైతులతో సదరు శాఖ ర్యాలీలు చేసింది. సర్పంచ్ పోతురాజు నరసింహారావు, ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో 'రక్తపింజరి'

సఖినేటిపల్లి: గ్రామంలోని ఓ పంట కాలువలో బుధవారం రక్తపింజరి పాము కలకలం రేపింది. స్థానికులు దీనిని గుర్తించి అమలాపురంలోని స్నేక్ క్యాచర్ వర్మకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన అక్కడకు చేరుకుని, రక్తపింజరిని చాకచక్యంగా పట్టుకుని, ఒక డబ్బాలో బంధించి, సురక్షిత ప్రాంతానికి తరలించారు.



రక్తపింజరి పాము

టీకాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆలమూరు: నిర్ణీత సమయంలో విధిగా టీకాలు వేయించడం ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు వై.సువర్చలాదేవి, పి.భవానీశంకర్ అన్నారు. ఆయా పీహెచ్‌సీల పరిధిలోని సబ్ సెంటర్లతో పాటు ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హెల్త్ సిబ్బంది బుధవారం చిన్నారులకు టీకాలను అందజేశారు. ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతి కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.ఉమ, ఆర్.బాలమణి తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు. పినపళ్ల, చింతలూరు, పెనికేరు, చొప్పెల్ల, చెముడులంక, మడికి, గుమ్మిలేరు, నర్సిపూడి గ్రామాల్లో చిన్నారులకు టీకాలు, బాలింతలకు, గర్భిణులకు ఇంజక్షన్లను అందజేశారు. ధనుర్వాతం, కామెర్లు, క్షయ, పోలియో, డిఫ్తీరియా, కోరింత దగ్గు నివారణకు టీటీ, డీపీటీ, మీజిల్స్, పీసీవీ, పెంటావాలెంట్, ఎంఆర్, హైపటైటీస్ బీ వ్యాక్సిన్లను అందజేశారు.

శభాష్ బాబు

- పెరట్లోనే పలు రకాల మొక్కలు పెంచుతున్న ఈదరాడకు చెందిన సుభాష్
- అందులో అరుదైన మొక్క సిందూరం
- ఇంటి దగ్గరే సాగు చేస్తూ అందరికీ ఆదర్శం

మామిడికుదురు: అతను చదివింది డిగ్రీ. అతనికి చిన్నప్పటి నుంచి మొక్కలంటే అభిమానం. అదే ప్రేమతో గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి అరుదైన విత్తనాలను తీసుకు వచ్చి తన ఇంటి పెరట్లో వేస్తుంటాడు. అలా చాలా రకాలు మొక్కలను పెంచుతూ అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అతనే ఈదరాడ గ్రామానికి చెందిన చిక్కం సుభాష్ బాబు. ఈదరాడలోని తన ఇంటి పెరట్లో ఏడాది క్రితం అతను నాటిన గిరిజన ప్రాంతాలకే పరిమితమైన మొక్కలు పెరిగి, పెద్దవై నేడు పక్వానికి వచ్చాయి. మార్కెట్‌లో ఎంతో విలువైన సిందూరం చెట్లు, మల్బరీ, స్టాబెర్రీ, స్వీట్ లెమన్, అల్లం, మధురై పసుపు, ఉసిరి, తమలపాకు, మారేడుతో పాటు స్థానికంగా ప్రసిద్ధి చెందిన పలు మొక్కలను సుభాష్‌బాబు ఇంటి పెరట్లో పెంచుతున్నారు. మెడికల్ షాపు నిర్వాహకుడైన సుభాష్ తీరిక సమయంలో వాటికి నీళ్లు పోసి వాటిని పెంచానని తెలిపారు. వీటి పెంపకానికి తాను పెట్టిన ఖర్చు కూడా ఏమీ లేదని పేర్కొన్నారు.

సింధూరం విత్తనాలతో గంధ సిందూరం తయారీ

సింధూరం చెట్టును గిరిజన ప్రాంతాల్లో అన్నాటో సీడ్స్‌గా పిలుస్తారన్నారు. మారేడుమిల్లి ప్రాంతం నుంచి ఈ విత్తనాలు తీసుకు వచ్చి వేశానన్నారు. పది మొక్కలు తమ పెరట్లో ఉన్నాయని చెప్పారు. అవి ఉత్పత్తికి వచ్చాయన్నారు. ఈ గింజలకు మార్కెట్లో మంచి ధర ఉందన్నారు. 100 గ్రాములు రూ.500కు కొంటున్నారని తెలిపారు. ఈ గింజలతో గంధ సిందూరం తయారు చేయడంతో పాటు లిప్‌స్టిక్ తయారీకి, ఆహారం తయారీలోను వినియోగిస్తున్నారన్నారు. వీటితో పాటు తాను పెంచిన మల్బరీ, చెర్రీస్, స్ట్రాబెరీకి సైతం మంచి డిమాండ్ ఉందన్నారు. ఇంటి పెరట్లో సరదాగా సాగు చేస్తున్న సుభాష్‌బాబు ఎంతో మంది యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.



ఈదరాడలో సుభాష్‌బాబు పెంచిన అరుదైన సిందూరం చెట్టు



సిందూరం చెట్టు కాయల నుంచి గింజల సేకరణ



కుండీలో పెంచుతున్న స్టాబెర్రీ మొక్క



పక్వానికి వచ్చిన మల్బరీ చెట్టు

మొక్కల పెంపకం నా హాబీ



మొక్కల పెంపకం నా హాబీ. చిన్నప్పటి నుంచి మొక్కల పెంపకంపై ఉన్న ఇష్టంతో ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లి విత్తనాలు తీసకు వచ్చి నాటాను. ఆ విత్తనాలు మొలకెత్తి నేడు పక్వానికి వచ్చాయి. నేను పెంచిన మొక్కల్లో చాలా ఖరీదైన మన ప్రాంతంలో ఎవరూ పెంచని మొక్కలు ఉన్నాయి. వీటిని పెంచడం చాలా ఈజీ. సమయానుకూలంగా నీరు పెట్టి వీటిని పెంచాలి. కొన్ని మొక్కలను కుండీల్లోనే పెంచుకునే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పెరట్లో ఈ తరహా మొక్కలు పెంచుకోవచ్చు.

– సుభాష్ బాబు, ఈదరాడ

ఏపీఈఆర్‌సీ సభ్యుడిగా ముత్యాల జమ్మి



ముత్యాల జమ్మిలు

అంబాజీపేట: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపీఈఆర్‌సీ) సభ్యుడిగా మాచవరం శివారు పోతాయిలంకకు చెందిన ముత్యాల శ్రీరామ నాగేంద్ర ప్రసాద్(జమ్మి) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 967ను డిసెంబరు 27వ తేదీన విడుదల చేసింది. తనను కమిషన్ సభ్యుడిగా నియమించినట్టు జమ్మి బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఏపీఈఆర్‌సీ సభ్యుడిగా జమ్మి మూడు సంవత్సరాల పాటు సేవలందించనున్నారు. విద్యుత్ చార్జీల టారీఫ్‌ను ఏపీఈఆర్‌సీ తయారు చేస్తోందని, దీని ఆదేశాల మేరకు రాష్ట్రంలోని నాలుగు డిస్కంలు పనిచేస్తుంటాయన్నారు. ఇంతటి కీలకమైన పదవికి తనను ఎంపిక చేయడంపై జమ్మి ప్రభుత్వానికి, భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్)కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తానన్నారు. బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా ఉన్న ఆయన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐపీహెచ్‌ఎం) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, జనరల్ కౌన్సిల్ సభ్యుడిగా గత నాలుగు సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారు.

వైభవంగా లక్ష తులసి అర్చన



స్వామివారికి లక్ష తులసి పూజ

ఆలమూరు: చింతలూరులో ఉన్న ఉత్తర ముఖ సింహ ద్వార వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వైభవంగా లక్ష తులసి పూజ జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ఆలయ పురోహితులు ఈ పూజా కార్యక్రమాలు చేశారు. వేకువ జాము నుంచి దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు హోమాలు జరిగాయి. అనంతరం లక్ష తులసి అర్చన, వేదోక్తంగా శాంతి కల్యాణాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పేదలకు చీరల పంపిణీ



అప్పనపల్లిలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ట్రస్టు వ్యవస్థాపకుడు పవన్

మామిడికుదురు: న్యూ ఇయర్, క్రిస్మస్ సందర్భంగా అప్పనపల్లి యేసుక్రీస్తు సంఘం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అమలాపురానికి చెందిన నల్లా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ట్రస్టు వ్యవస్థాపకులు నల్లా పవన్ ఆధ్వర్యంలో జరిగిన పంపిణీలో సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి పాల్గొన్నారు. ఆమె చేతుల మీదుగా చీరల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో బ్రదర్ ఆర్.సైమన్ విక్టర్, గెద్దం వెంకటేశ్వరరావు, తులా గోపాలకృష్ణ, కంకిపాటి వెంకటేశ్వరరావు, కామిశెట్టి సూరిబాబు, తులా బ్రహ్మజీ, బొలిశెట్టి శివ, తులా చిన్న తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ సన్నిధిలో సీనియర్ సివిల్ జడ్జిలు



అప్పనపల్లి బాలాజీ సన్నిధిలో సీనియర్ సివిల్ జడ్జిలు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారిని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు, రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం వారికి అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈఓ ఎం.సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. స్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ



వాడపల్లిలో వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కొత్తపేట: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలు, ఆభరణాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఆవరణలో స్వామి వారికి నిత్య కల్యాణాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ నెల 13న ధనుర్మాసం చివరిలో భోగి పర్వదినాన గోదాదేవి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ క్షేత్రపాలకుడు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, ర్యాలి శ్రీజగన్మోహినీ కేశవ స్వామి, ఉమా కమండలే శ్వరస్వామి, ఆత్రేయపురంలో ఉన్న బాలా త్రిపుర సుందరీ రాజరాజేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలతో పాటు కనక మహాలక్ష్మి, మల్లమ్మ ఆలయాలను భక్తులు దర్శించారు.

అవార్డు గ్రహీత సంజీవ్‌కు సన్మానం



హోమియో వైద్యులు సంజీవ్‌ను సన్మానిస్తున్న ఈదరాడ గ్రామస్తులు

మామిడికుదురు: ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్న ఈదరాడ గ్రామానికి చెందిన హోమియో వైద్య నిపుణులు డాక్టర్ సత్యసంజీవ్ చిక్కంను గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. హోమియో వైద్యంలో చేస్తున్న అత్యున్నత సేవలకు గుర్తింపుగా భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్‌వీ రమణ రమణ చేతుల మీదుగా సంజీవ్ ఇటీవల ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్–2024 అవార్డు అందుకున్నారు. దీన్ని పురస్కరించుకుని ఈదరాడలో గ్రామస్తులు సన్మాన సభ ఏర్పాటు చేశారు. సంజీవ్‌కు పుష్ప గుచ్ఛాలు, బొకేలు అందించి శాలువాలతో సన్మానించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ హోమియో రంగంలో ప్రజలకు మరింత ఉన్నత మైన సేవలందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుళ్ల లక్ష్మి, గ్రామ పెద్దలు చుట్టుగుళ్ల రమేష్, యెరుబండి నాగముత్యం, సాధనాల సుబ్బారావు, యర్రంశెట్టి తాతబుజ్జి, అడపా వెంకటరత్నం, నల్లి శ్రీను, బొంతు మణిరాజు, కుసుమ పెరుమాళ్లకుమార్, కె.మల్లేష్, కాపవరపు నాగు, లంకలపల్లి సత్తిబాబు, యెరుబండి కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

వనిత క్వీన్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఆలమూరులో ప్రమాణ స్వీకారం చేస్తున్న వనిత క్వీన్స్ కార్యవర్గం

ఆలమూరు: మండలంలో ఆలమూరు, పెదపళ్ల, కడియం మండలంలోని దుళ్ల గ్రామాలకు చెందిన వనిత క్వీన్స్ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి వనిత క్వీన్స్ ప్రతినిధులు విద్యా సంకల్ప, కాళ్లకూరి ప్రవీణ్, యెండూరి రాఘవ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలమూరు శాఖకు సంబంధించి అధ్యక్షురాలిగా సాయిలక్ష్మి, కార్యదర్శిగా వై.సంతోషి, కోశాధికారిగా కె.శారద ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే పెదపళ్లకు శాఖకు సంబంధించి అధ్యక్షురాలిగా కె.మంగాదేవి, కార్యదర్శిగా కె.విజయ, కోశాధికారిగా కె.భారతి ప్రమాణ స్వీకారం చేశారు. దుళ్ల శాఖకు సంబంధించి అధ్యక్షుడిగా వై.నాగేశ్వరరావు, కార్యదర్శిగా వై.సీతా మహాలక్ష్మి, కోశాధికారిగా పి.వి.రమణారావు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. వెత్సా లక్ష్మీశ్రీనివాసు, వెత్సా సౌజన్య, సీహెచ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలు చెప్పుకొన్న ప్రజలు
- గ్రామాల్లో సందడి



మలికిపురంలో మాజీ మంత్రి గొల్లపల్లికి శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ నాయకులు పాటి శివకుమార్, గుబ్బల రోజా రమణి తదితరులు



కత్తిమండలో మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుకు శుభాకాంక్షలు చెబుతున్న పార్టీశ్రేణులు

మలికిపురం: రాజోలు నియోజకవర్గంలో బుధవారం నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ప్రజలంతా కొత్త సంత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. వివిధ రకాల పూల బొకేలతో తమ అభిమాన నాయకులను కార్యకర్తలు, ఉన్నత ఉద్యోగులను చిరుద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మలికిపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా మరింత ఉత్సాహంగా ఉండాలని వారికి శుభాలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుసుమ వనజకుమారి, పార్టీ గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గుబ్బల రోజా రమణి, పార్టీ నాయకులు కేఎస్ఎన్ రాజు, జంపన బుజ్జి రాజు, పాటి శివ కుమార్, కంచర్ల శేఖర్, కంచి వెంకట రమణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రుద్రరాజు చిన్నరాజా, రాజోలు, సఖినేటిపల్లి మండల శాఖ పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, కుసుమ చంద్రశేఖర్, బొల్లిశెట్టి భగవాన్, తాడి సహదేవ్, దూది సాయిబాబు, మంగెన సింహాద్రి, గుబ్బల మనోహర్, సర్పంచ్ గొల్లమందల చిట్టి, గెద్దం తులసి భాస్కర్‌రావు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, రాంబాబు, జాషువా తదితరులు పాల్గొన్నారు. విశ్వేశ్వరాయపురంలోని ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ నివాసం వద్ద భారీ ఎత్తును నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, నీటి సంఘం అధ్యక్షుడు పినిశెట్టి బుజ్జి, గుబ్బల శ్రీనివాస్, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కత్తిమండ మాజీ ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు ఇంటి వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో రాపాకకు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి రాపాక పంచారు. కేఎస్ఎన్ రాజు, మాజీ ఎంపీపీ ముత్యాల కాశి, సుంకర బాబ్జి, ఈద రవిరెడ్డి ముప్పర్తి త్రిమూర్తులు పాల్గొన్నారు.

బెల్లంపూడి చర్చిలో..

పి.గన్నవరం: బెల్లంపూడి గ్రామంలోని సెయింట్ మాథ్యూస్ లూథరన్ చర్చిలో నూతన సంవత్సర, క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఎం.ఉదయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గ్రామస్తులకు అన్న సమారాధన చేశారు. సంఘ పెద్దలు బళ్ల జాన్ మోషే, జంగా సాధూరావు, రొక్కాల శ్రీను, శ్రీను, నాగభూషణం, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అంబాజీపేట: నూతన సంవత్సర వేడుకలు బుధవారం అంతా ఆనందంగా జరుపుకొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి నాయకులు, అధికారులు, స్థానికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావుకు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీడీఓ జి.సరోవర్‌లకు నాయకులు, అధికారులు, రైతులు, స్థానికులు, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులతో మండల పరిషత్, తహసీల్దారు, ఏఓ, విద్యుత్ శాఖ కార్యాలయాలు. పోలీస్ స్టేషన్, ఉద్యాన పరిశోధన కేంద్రాలు కిటకిటలాడాయి.

ఆలమూరు: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను నిరాడంబరంగా జరుపుకొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాయలంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మికి ఎంపీడీఓ ఏ రాజు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోను, పంచాయతీ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలమూరు ఎస్సై ఎం.అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పి.గన్నవరం: కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపేట/రావులపాలెం: నియోజకవర్గంలో కొత్త సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. నూతన సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రధాన నాయకుల లోగిళ్లు అభిమానులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇంట నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి.రావులపాలెం మండలం గోపాలపురంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ల జగ్గిరెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. జగ్గిరెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు జగిరెడ్డి అభిమానులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, సిబ్బంది అత్యధిక సంఖ్యలో గోపాలపురానికి క్యూ కట్టారు. న్యూ ఇయర్ కేక్‌లు, బొకేలు, పూల మాలలతో తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ప్రతిగా జగ్గిరెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి జగ్గిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, రాష్ట్ర బీజేపి కార్యవర్గ సభ్యుడు సత్యానందం తదితర నాయకుల ఇంట న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారికి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీవో పి.శ్రీకర్ తహసిల్దార్ వై.రాంబాబు ఎంపీడీవో నరేష్ కుమార్ ఎస్సై జి.సురేంద్ర, అధికారులకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు చెప్పారు.



గోపాలపురంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అంబాజీపేటలో ఎంపీపీ, జెడ్పీటీసీలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు



ఆలమూరులో నిరాడంబరంగా జరుపుకొంటున్న ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు